శీతగోవిందం

గంటి వెంకటరమణ

కార్తీకమాసం. చలికి శరీరం గడగడలాడిపోతోంది.

తెల్లవారుఝామున ఐదు గంటలకి నూతి పళ్లెంలో నిల్చుని చేదతో నీళ్ళు తోడుకుని నెత్తిన కుమ్మరించుకుంటూ 'హరోం హర హర!' అంటున్నాడు గోవిందు.

మొహం మీద పడ్డ నీళ్లని చేత్తో తుడుచుకుంటూ మంత్రపుష్పం ప్రారంభించాడు. స్నానం పూర్తి చేసి టవల్‌తో తుడుచుకుంటూ పూలు కోసుకుని లోపలికి అడుగుపెట్టాడు.

పూజాగృహంలో ముక్కోటి దేవతల ఫొటోలు అమర్చబడి ఉన్నాయి. తాత ముత్తాతల వారసత్వంగా వచ్చిన ఇత్తడి సింహాసనంలో అనేకానేక విగ్రహాలు కొలువుతీరి ఉన్నాయి. నిరంతరం వెలిగే ఎలక్ట్రిక్ బల్బ్‌తోపాటు అఖండదీపం వెలుగుతోంది.

'శ్రీచక్రం' ప్రత్యేకంగా వ్రేలాడుతోంది. అంతకు ముందే ఓ పెద్దపూల సజ్జలో పూలు కోసి పూజ కోసం పెట్టినట్టున్నారు. గోవిందు పూలతో భక్తిని జోడించి ముంచెత్తుతున్నాడు.

అతని మనసూ, శరీరమూ ఆ తెల్లవారుఝామున భగవదర్పితమై ఈ లోకాన్ని వదిలి అనంత విశ్వం వైపు పరుగులు పెడుతోంది. మూసుకున్న కళ్లముందు అఖండ తేజం సాక్షాత్కారం చేస్తూంటే గోవిందు రెండు చేతులూ జోడించి పెదవులు కదపకుండానే ఎలుగెత్తి భగవంతుడిని ప్రార్థిస్తున్నాడు.

అతని కోరిక తీరడం లేదు, ఆశ చావడం లేదు. జిజ్ఞాస ఈ కళేబరాన్ని ఇక్కడే వదిలేసి ఆత్మని పరమాత్మలో కైంకర్యం చేయాలనే ఘోష అతని అంతరంగాన్ని సాగరమథనం చేస్తోంది.

గోవిందు పూజా కార్యక్రమం పూర్తయ్యేసరికి తెల్లగా తెల్లవారిపోయింది. అప్పటికే వాళ్లమ్మ 'తెల్లటేనుగు వచ్చి వాకిట ఉన్నది, నల్లని నా స్వామి లేరా!' అని పాడేసింది.

మడి కట్టుకుని మెట్లు దిగి తన గదిలోకి వెళ్లిపోతూ ఆమె వైపోసారి చూశాడతను.

ఆమె చిన్నగా నవ్వింది. అతను జవాబు ఇవ్వలేదు.

ఆవిడ పెద్ద గ్లాసులో కొడుక్కి కాఫీ ఇస్తూ ''కాలేజీకి వెళ్లవా!'' అని అడిగింది.

దానికి గోవిందు తల అడ్డంగా తిప్పాడు. ఆవిడ అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆమె అటు వెళ్లగానే గోవిందు దీర్ఘంగా నిట్టూర్చాడు.

తల్లి చెప్పిందని బడికి వెళ్లేవాడు. తల్లి చెప్పిందని కాలేజీకి వెళుతున్నాడు. అంతే, ఈ చదువు మీద శ్రద్ధ లేదు అతనికి. అతను పన్నెండేళ్ళు వచ్చేవరకూ అందరి పిల్లల మాదిరిగానే షోలే సినిమాకి ఐదుసార్లు వెళ్లాడు.

అమితాబ్ బచ్చన్, చిరంజీవి అంటే వీరావేశంతో వూగిపోతూ వాళ్లమాదిరిగా నటించి చూపించేవాడు. శ్రీదేవి, మాధురీ దీక్షిత్ సినిమాలని వదిలిపెట్టలేదు. ఓల్డ్ మెలోడీస్‌తో పాటు ఎ.ఆర్.రెహమాన్, కీరవాణి బాణీలకి చెవి కోసుకున్నాడు.

ఆ తర్వాత ఏమైందో ఉన్నట్టుండి ఇలా ముముక్షువులా తయారయ్యాడు. చదువులో ఫస్ట్ క్లాసు మార్కులు ఇప్పటికీ వస్తున్నాయి. అయితేనేం ధోరణి పూర్తిగా మారిపోయింది. కాలేజీకి తప్పనిసరిగా పాంటూ షర్టూ వేసుకు వెళుతున్నాడు. నున్నగా గుండు గీయించుకోవడమే కాకుండా ముడివేసిన పిలకనీ, తిరుచూర్ణంతో పొడవాటి నామంతో బయలుదేరుతూంటే తల్లి భారతి మనసు బాధగా మూల్గుతోంది. ''ఈ వయసులో వాడు ఇలా తయారయ్యాడేమిటండీ!'' అని భర్త రాఘవాచారి దగ్గర చెప్పుకుని ఏడుస్తుంటే ఆయన ఆమెకి ధైర్యం చెప్పాడు.

''భారతీ! ఈ ప్రపంచంలో సాధ్యం కానిది అంటూ ఏదీ ఉండదు. అన్నిటికీ కాలమే పరిష్కారం చూపిస్తుంది. అసలు వాడి మనసులో ఏముందో ఎలా తెలుస్తుంది. వాడిని బలవంతంగా కాలేజీకి పంపించి బాధపెడుతున్నావు!''

''నేనా!'' ఆవిడ హడలిపోయింది.

''అవును. నీ కొడుకు పెద్ద చదువు చదవాలనీ, ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ కావాలనీ నీ కోరికని వాడి మీద రుద్దుతున్నావు. వదిలేయ్. వాడికి స్వేచ్ఛని ఇచ్చేయి. వాళ్ల మొహం మీద ఎలా రాసి పెట్టి ఉంటే అలా జరుగుతుంది!''

''చదువు కూడా లేకపోతే...'' ఆమె మాట పూర్తిచేయలేదు ఆయన నవ్వేశాడు. ''పిచ్చిదానా! చదువు, డిగ్రీలు కాగితాల మీద వెలిసేవి. ప్రతిభ మెదడులో తిష్టవేసుకునేది. తెలివితేటలు పుట్టుకతో వచ్చి వయసుతోబాటు పెరుగుతూ ఉంటాయి. డిగ్రీలు కొలబద్దలు కావు. వాడిని బలవంతపెట్టకు.''



A

అడల్ట్స్ ఓన్లీ కథ!

''మనం పోతే వాడెలాగండీ''

మళ్లీ నవ్వాడాయన. ''ఎంత చిత్రంగా మాట్లాడుతున్నావు. ప్రతి విషయానికీ మనం కాదు టైమ్ టేబిల్ వేసేది. వాడు... పైనున్నాడే వాడు వేస్తాడు. మనం నిమిత్తమాత్రులం, మన చేతిలో ఏదీ లేదు.''

భారతిలో సహనం చచ్చిపోయింది. ''మీరు కాబట్టే సరిపోయింది. ఇదా మీరు చెప్పే వేదాంతం. పిల్లవాడు సన్యాసుల్లో కలుస్తాడని భయం వేస్తూంటే మీకు చీమ కుట్టినట్లు లేదు''

ఆవిడ కళ్లు తడిశాయి. గుండె చెరువు కాగానే ఆ నీళ్లు జలపాతాలయ్యాయి. ఆవిడ అక్కడి నుంచి వెళ్లిపోయింది.

రాఘవాచారి నిట్టూర్చాడు. ఇంతసేపూ అతను భార్యని మభ్యపెట్టాడు. ఈ విషయం ఆయన్ని కూడా బాధిస్తోంది. ఆడవాళ్ళు బయటపడినట్టు మగవాడు తను, బయటపడలేకపోయాడు అంతే.

రోజూ ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతూనే ఉంటుంది. పరిష్కారం కనిపించడం లేదు అంతే.

గోవిందు గదిలో కూర్చుని రామకృష్ణ పరమహంసని చదువుతున్నాడు. రాఘవాచారి అక్కడికి వచ్చాడు. గుమ్మంలో నిలుచున్న తండ్రి రాక కూడా గోవిందు నిశ్శబ్దాన్ని భగ్నం చేయలేదు.

''గోవిందా!''

తండ్రి పిలుపునకి అప్పుడు తలెత్తాడు. చప్పునలేచి నిలుచుని

''ఏం నాన్నగారూ! ఏం కావాలి'' అని అడిగాడు.

ఆయన కొడుకు మొహంలోకి సూటిగా చూశాడు.

''మనం ఎవరిమో, ఏం చేస్తున్నామో, ఎవరికీ తెలియాల్సిన పనిలేదు, అవునా!''

గోవిందు భృకుటి ముడిపడిపోయింది. తండ్రి ఏం చెబుతున్నాడో అర్థంకాలేదు.

''చెప్పండి!'' అని అడిగాడు.

''నీ వేషభాషలు మార్చేయాలి!''

''అయ్యో! అదేం నాన్నగారూ!'' గోవిందుకు నీరసం వచ్చేసింది.

''మానవులందరూ ఒకే జాతి. మనది వసుధైక కుటుంబం. మనం మనతోటివారిని ప్రేమించాలి. వారిచేత ప్రేమించబడాలి. ఇదీ నా సిద్ధాంతం. నిన్ను చూడగానే నువ్వు ఫలానా అని నీ కులం, మతం తెలిసిపోతున్నాయి. మనం ఈ చట్రంలో గిరిగీసుకుని బంధించబడడాన్ని నేను హర్షించను. చేతులు ఎంత దూరం వెళ్లగలవో అంత దూరం చేయిచాచి ఈ భూమి నాది, ఈ ప్రజ నాది అని సగర్వంగా చెప్పుకోవాలి. ఏటికి ఎదురీదడం మంచిది కాదు. నువ్వు సన్యసించాలనుకుంటున్నావా?'' హడలిపోయాడు గోవిందు. తండ్రి ఎప్పుడూ ఇంత తర్కించలేదు. ''మీరు కూర్చోండి నాన్నా!''

ఆయన కూర్చోలేదు.

''ఇవ్వాళ్టి నుంచి నువ్వు అందరిలా బతికే ప్రయత్నం చేయి. ఇప్పుడు నీ వయసు పాతిక. ఇంకా డిగ్రీలోనే ఉన్నావని నాకు బాధలేదు. నీకు పెళ్లి చేయాల్సిన టైం వచ్చేసింది. మీ మావయ్య ఉత్తరం రాశాడు...''

'పెళ్లా'...గోవిందు అరిచాననుకున్నాడు. కానీ గొంతు పెగల్లేదు. తండ్రి చెప్పాల్సిన రెండు మాటలూ చెప్పేసి వెళ్లిపోయాడు. గోవిందు తలుపుదగ్గరకి వేసుకున్నాడు. రెండు చేతుల్లో మొహం దాచుకుని ఏడుస్తూ ఉండిపోయాడు.

★★★

అర్ధరాత్రి చాలా దాహం వేస్తోంది గోవిందుకి. ఒంటరిగా వున్నానేమిటి అనుకున్నాడు.

ఇంతవరకూ తన పక్కనే ఉన్న అమ్మ ఏదీ?

అతను కళ్లు తెరచి చుట్టూ చూశాడు.

మసక చీకట్లో ఏమీ కనిపించడం లేదు.

అమ్మ సరే నాన్న మడత మంచం మీద ఉండాలి ఎక్కడికి వెళ్లారు? గోవిందు పక్క మీంచి లేచి నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ వంటింట్లోకి వెళ్లాడు. మంచినీళ్లు తాగేసి బయటికి వచ్చాడు. ముందువా పక్కన ఉన్న గదిలో దీపం వెలుగుతోంది.

కిటికీ సందులోంచి అక్కడ ఏముందో అని తొంగిచూశాడు.

పన్నెండేళ్ల గోవిందు తెరిచిన కళ్లు తెరిచినట్టే ఉండిపోయాయి. అతని పిడికిళ్ళు బిగుసుకుంటున్నాయి. కోపంతో అసహ్యంతో మొహం ఎర్రగా కందిపోయింది. మొహం మీద నరాలు చిట్లిపోయేట్లు పుబ్బిపో

క్రియేటివ్ కిస్

ముద్దు ఒక్కటే
పెదవులు నాలుగు
హద్దులు ఎన్నున్నా
మనుషులిద్దరో

ఏది ఏమైనా
ఇది మాత్రం ఖచ్చితంగా
క్రియేటివ్ కిస్సే!

-గీతా శ్రీనివాస్

యాయి. 'ఛూ' గిరుక్కున మొహం తిప్పేసుకున్నాడు. తల్లీతండ్రీ... చెప్పుకునేందుకు స్నేహితులు కూడా లేరు. ఎంత అసహ్యకరమైన దృశ్యం... భరించలేకపోతున్నాడు అతను. నెమ్మదిగా అక్కడి నుంచి తప్పుకుని దేవుడి గదిలోకి వెళ్లాడు. దేవుడు ముందు సాష్టాంగ నమస్కారం చేశాడు. ఈ పాపాన్ని చేస్తున్న తల్లిదండ్రుల్ని శిక్షించమనీ, చూసినందుకు తనని క్షమించమనీ వేడుకున్నాడు. అక్కడే నిద్రలోకి జారిపోయాడు.

ఆ తర్వాత తల్లితోగానీ, తండ్రితోగానీ వాడు మనసు విప్పి మాట్లాడలేదు.

రోజూ ఆపైన క్రమంగా రాత్రి సరిగ్గా తల్లీతండ్రీ అదృశ్యం అయిపోయినప్పుడే మెలకువ వచ్చేది వాడికి. కోపం , కసి, అసహ్యం- వీటిని వెళ్లగక్కలేక జీర్ణం చేసుకున్నాడు.

పుట్టగానే పక్కలో వేసుకున్న బిడ్డకి 'బొడ్డు' మీద బట్ట వేస్తారు 'సిగ్గు'... వల్ల. పెరుగుతూంటే 'సిగ్గు' కనిపించకుండా దాచుకుంటారు. దాచుకున్న సిగ్గు ఎంత 'సిగ్గులేని' తనంగా మారడాన్ని భరించలేకపోయాడు గోవిందు.

రెండు నగ్నశరీరాలు ఒకదానితో ఒకటి పెనవేసుకుపోవడం చూశాడు. కాడెద్దులో, రెండు త్రాచుపాములో బుసకొట్టడం చూశాడు. ఆ ప్రదేశాన్నంతా దున్నేసిన భూమిని గుర్తు చేస్తూంటే భరించలేకపోయాడు. అతని మనసు ఇది 'సృష్టికార్యం' అంటే ఒప్పుకోలేకపోతోంది.

సిగ్గూ, ఎగ్గూ లేకుండా ఇంత బాహాటంగా, ఇంత అసహ్యకరంగా మనుష్యులు ఎలా బ్రతికేస్తున్నారు?

వాడు క్రమంగా అతను అయ్యాడు.

> ఆమెని రెండు చేతుల్తో చుట్టేశాడు. ఆమె కళ్లు మూసుకుంది. అతను మొదట ఆమె నుదుటి మీద, తరువాత ముక్కు మీద, ఆ పైన అధరం మీద- ఇలా ముద్దులు కురిపిస్తూ అక్కడ బందీ అయిపోయాడు.

సైన్సు చదివాడు. జన్మరహస్యం గురించి తెలుసుకున్నాడు. అయినా తను ఈ చర్యకి దూరం అయిపోయాడు.

గోవిందు ఈ లోకంలోకి వచ్చాడు. మెరుపుతీగలా తయారైన గీత ''హాయ్ బావా!'' అంది.

అతను ఉలిక్కిపడ్డాడు.

మిడ్డీ వేసుకుంది. భుజాల వరకూ జుట్టు కత్తిరించుకుంది. చందమామలా వుంది. నవ్వుతుంటే వెన్నెల వొలకబోసినట్లే, పలుకుతుంటే కోయిల కూసినట్లు...

''హలో చెప్పవేం?''

''హలో'' గోవిందు ఉదాశీనంగా అన్నాడు.

''సో... నువ్వు అచ్చం అర్భకుడి మాదిరిగా ఉన్నావు''

గోవిందు ఆ పిల్ల అజ్ఞానానికి చిన్నగా నవ్వాడు. మొదటిసారేమో కూడా.

''బావా మనకి పెళ్లి. ఈ సంగతి నీకు తెలుసా''

తలెత్తి ఆ పిల్ల వైపు చూసి ''వీల్లేదు'' అన్నాడు.

గీత చొరవగా అతని గదిలోకి వచ్చేసి అక్కడే ఉన్న చాపమీద కూర్చుంది. గోవిందు బిత్తరపోయాడు. వారించడం సభ్యత కాదని నోరు నొక్కేసుకున్నాడు.

''బావా!''

అతను వింటున్నాడు.

''మా నాన్నకి మీ అమ్మంటే పంచప్రాణాలు. బావని పెళ్లిచేసుకో అని చెప్పి చెప్పి ఆ పదం నా ఉఛ్వాసనిశ్వాసాల్లో ఒకటైపోయేలా చేశారు. పెళ్లిచూపులూ, తాంబూలాలూ... పెళ్లీ ఇవన్నీ ఏకరువు పెట్టీ అదో 'దినచర్య' అన్నంత

Win Prizes worth Rs. 12,50,000/- **Who will become MILLIONARE**

AMERICAN SHOPPING EXPERIENCE

BOSTON INTERNATIONAL

300 వాట్స్



స్టీరియో డెక్ పవర్ సిస్టమ్, రేడియో ఎఎమ్/ఎఫ్ఎమ్‌తో బాటు
రూ. 6500/- విలువైనది మీ కోసం

రు.650/-* మాత్రమే

సరాసరి సేల్స్ పద్ధతి క్రింద

ఉచిత కానుక కలర్ కెమారా

త్వరపడండి. అవకాశం పోగొట్టుకోవద్దు. ప్రత్యేక ఆఫర్

బంపర్ బహుమతి
మారుతి 800
కలర్ టీవి, వాషింగ్
మెషీన్, చేతిగడియారాలు
మరియు ఇంకా ఎన్నో
బహుమతులను
గెలవండి.

*Conditions Apply

ఎమ్.బి.ఎస్. పథకం క్రింద సమాధాన బహుమతుల పట్టికలో చేర్చబడిన 200 కలర్ ఫోటోగ్రాఫిక్ క్యామెరాలు మరియు చేతి గడియారాలను గెలుచుకునేందుకు మీరు చేయవలసిందెల్లా ఇంతే: ఇవ్వబడిన మాదిరిగా పోస్ట్ కార్డ్ మీద 9 ఖాళీ చదరాలను తయారు చేయండి. 10 నుంచి 18 వరకు ఉన్న సంఖ్యలను ఉపయోగించి, పొడవుగా, వెడల్పుగా మరియు మూలనుంచి మూలకు ఏ విధంగా కూడినా 42 వచ్చేటట్లు చేయండి. ఒక సంఖ్యను ఒకే సారి ఉపయోగించాలి.

13		
	14	
		15

12	11	16
17	13	9
10	15	14

BOSTON STEREO DECK Special Rs. 650 ONLY Offer UNDER D.S.S.

Govt. of India Registered
TM A/F No. 850953

Please write your own address in English only
***Write to:* Boston International (AB)**
C-124, Sainik Farms,New Delhi-62, Phone : 6524613.

BOSTON INTERNATIONAL

ఈజీగా చేసేశారు. నేను నిన్ను పెళ్లి చేసుకోకపోతే మా నాన్నకి గుండెపోటు వస్తుందనేవారు. నా పసుపుకుంకుమ అని మా అమ్మ నెత్తీ నోరూ మొత్తుకునేది. ఇదీ టూకీగా నీ మీద నా ప్రేమ ముద్ర వేయడానికీ, ఇంతసేపూ మాట్లాడడానికీ కారణం'' అని ఊపిరి పీల్చుకుంది.

గోవిందు అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

రెండు రోజులు గడిచాయి. మేనమామ కృష్ణమాచారి అల్లుడి పక్కనే కూర్చుని ''నువ్వోసారి నాతో రా గోవిందూ!'' అని అడిగాడు.

''ఎక్కడికి మావయ్యా!'' అని అడిగాడు గోవిందు.

''సైకియాట్రిస్ట్ దగ్గరికి''

గోవిందు కోపాన్ని అణచుకున్నాడు.

ఇంట్లో పెళ్లి పనులు జరుగుతున్నాయి. భారతికి బెంగగా ఉంది. ఎప్పుడో రక్త సంబంధం సినిమాలో పాట వినిపిస్తోంది చెవుల్లో 'కాలమెదురైన గతులు వేరైన....' తనంటే అన్నకి పంచప్రాణాలు. అయితే మాత్రం ఇప్పుడీ బంగారం లాంటి పిల్లని ఆ సన్యాసికిచ్చి పెళ్లిచేసి గొంతుకోస్తున్నాడేమో.

''అన్నయ్యా వాడిని అలా వదిలేయ్!'' అంది ఆవిడ.

''నో'' అన్నాడు అతను.

''మా ఆయన నో అంటే నేను ఆయన మాటకి 'యస్' అంటాను'' అంది వదిన.

''అమ్మా నాన్నా ఏది చెబితే అదే'' అంది గీత అచ్చు బాపుబొమ్మలాగే.

''కాదనే ప్రసక్తే లేదు'' అన్నాడు రాఘవాచారి.

''మీ ఇష్టం'' అంది భారతి.

గోవిందు 'వద్దు' అనగానే సైకియాట్రిస్టు అంటున్నాడు మేనమామ. గోవిందుకిలా పిచ్చివాడనో, మరేదో అనో ముద్రపడడం భరించలేకపోతున్నాడు.

గీత కాఫీ ఇస్తూ ''ఈ మడీ తడీ మానేయ్ బావా. ఇంత అందగాడివి ఆ పిలకేవిటి చెప్పు'' అంటూ అతని పిలకమీద చేయి వేసింది. ఆ చేయి మెడమీద తగిలింది.

జివ్వుమని ప్రాణం తోడేసినట్టయింది గోవిందుకి. కరెంట్ షాక్ తిన్నట్లు పక్కకి తప్పుకున్నాడు.

గీత గారాలుపోతూ ''మా ఫ్రెండ్స్ అంతా నన్ను ఆటపట్టిస్తారు. ప్లీజ్ బావా, పిలక తీసెయ్'' అంది.

అంతటితో వూరుకోలేదు. ఎప్పుడూ ఈ గదిలోంచి రావేమిటి జన్మఖైదీలా అని చేయి పట్టుకుని బయటికి లాక్కుని వచ్చేసింది. అలా లాగేటప్పుడు అతని చేయి ఆమె ఎదపైన పడింది. వులిక్కిపడ్డాడు అతను. వెంటనే భయపడ్డాడు. శరీరంలోని తంత్రులన్నీ ఒక్కసారి స్పృశించినట్టు వొళ్ళు విరుచుకుని మంద్రంగా సంగీతాన్ని వినిపిస్తున్నాయి.

అప్రయత్నంగా ఆ చేయి అక్కడ ఓ క్షణం ముద్రవేయడం కూడా జరిగిపోయింది. గోవిందు భక్తితో ముడుచుకుపోతున్నాడు, ప్రకృతి తిరగబడుతోంది.

''నాకీ పెళ్లి వద్దు. ఐ హేట్ ఇట్'' అరిచేశాడు గోవిందు.

కృష్ణమాచారికి అతని వీక్ పాయింట్ దొరికిపోయింది. మేనల్లుడి భుజం మీద చేయి వేసి ''ఎందుకు వద్దు'' అని అడిగాడు.

గోవిందు చెప్పలేదు. చెప్పలేకపోయాడు.

''గీత బాగోలేదా?''

''కాదు''

''మరి''

''నాకు అసహ్యం''

''గీతంటేనా? పెళ్లంటేనా?''

గోవిందు చెప్పలేదు.

కృష్ణమాచారి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

గీత పరికిణీ వోణీ వేసుకుని ''బావా బాగున్నానా!'' అంటూ వచ్చింది. మేనత్త తన సొమ్ములన్నీ దిగేసింది. జడ సవరం పెట్టి అల్లింది. జడనిండా బంగారమే. జడ కుచ్చులు పెట్టింది.

గోవిందు తలెత్తి చూస్తూండిపోయాడు.

ఆ పిల్ల చొరవగా పక్కనే కూర్చుని ''సరిగ్గా మన పెళ్లి పది రోజులుంది'' అంది.

గోవిందు మాట్లాడలేదు.

ఆమె గది శుభ్రం చేసేందుకు లేచింది. అక్కడున్న పుస్తకాలన్నీ ఆధ్యాత్మికమైనవే. వాటిని తీసి జాగ్రత్తగా పైన పెట్టింది. గోవిందు ప్రవర్తన గురించి మేనత్త ఎప్పటికప్పుడు తనకి వుత్తరాలు రాస్తూండేది. గోవిందు బాధ్యత తనమీద పెట్టింది అత్త. అందుకే ఈ చొరవ తీసుకుంది తను. తను పుట్టగానే గోవిందు భార్య. అతన్ని మలుచుకోవడం తన హక్కు, బాధ్యత.

''బావా! హనీమూన్‌కి మనం ఊటీ వెళదాం'' అంది.

గోవిందు త్ళ్ళిపడ్డాడు.

ఆ పిల్ల వెనుక నుంచి రెండు చేతుల్తో అతన్ని బంధించింది.

అతని నరాలు తెగిపోతున్నాయి. గిలగిలా కొట్టుకుంటోంది అతని అంతరాత్మ.

'దేవుడా ఇది పాపం' అంటున్నాడు. ఆ మాట పైకే అనేశాడు. శరీరం అగ్నిగుండంలా కాలిపోతోంది. స్త్రీ ప్రకృతి అయితే అతనిలో పురుషుడు ఆ మంటల్లో చిక్కుకుపోతున్నాడు. చప్పున ఇటు తిరిగి ఆమెని రెండు చేతుల్తో చుట్టేశాడు.

ఆమె కళ్లు మూసుకుంది.

అతను మొదట ఆమె నుదుటి మీద, తరువాత ముక్కు మీద, ఆ పైన అధరం మీద- ఇలా ముద్దులు కురిపిస్తూ అక్కడ బందీ అయిపోయాడు.

అతనిలో గోవిందుకి గీత చెబుతోంది.

బలవంతంగా కోరికల్ని అణచే ప్రయత్నం చేసి శరీర ధర్మాన్ని సమాధి చేయాలనుకున్నావు. నీ తరమా... విశ్వామిత్రుడే పరవశుడై వశుడైనాడు నువ్వెంత?

జడత్వాన్ని మోక్షసాధన అనుకుని భ్రమపడ్డావు. నాలో ఐక్యం అయిపో... గీత అంటున్నట్లు...

''బావా... వదులు బావా...'' గీత వదిలించుకునే ప్రయత్నం చేస్తూంటే అతను గాఢంగా కౌగలించుకుని ''మరి కొంచెంసేపు'' అన్నాడు.

★★★

గోవిందుకి అసలు సంగతి తెలిసిపోయింది. ఇప్పటి ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో సెక్స్ గురించిన అవగాహన ఎంత అవసరమో తెలియజేసే కమిటీలో మెంబరు అతను. పైగా సైకాలజీ లెక్చరరు. అతను గీతని పారాయణ చేయడం మానలేదు. అలాగని తన గీతనీ వదలడం లేదు.

ఇప్పుడా ఇల్లు నవ్వులతో కళకళలాడుతోంది. ★


మిమ్మల్ని పెళ్లితో ఎప్పుడో కొనేసుకున్నను! అమ్ముడుపోయే హక్కు మీకెక్కడిది? ఆడక్షిలా ఇవ్వాండి!!
డబ్బుకి అమ్ముడు పోతున్న MPTCలు